# పనిచేసే ప్రభుత్వానికి పట్టంకట్టండి

- చేతల మనిషి కావాలా.. మాటల మనిషి కావాలా?
- బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటు వేస్తే మురికి కాలువల్లో వేసినట్టే
- దుబ్బాక అభివృద్ధికి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలి
- 26న దుబ్బాకలో సీఎం కేసీఆర్ సభ
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు


దుబ్బాకలో నిర్వహించే ప్రజాఆశీర్వాద సభా స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి హరీశ్‌రావు

దుబ్బాక / దుబ్బాక టౌన్, నవంబర్ 20: ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సోమవారం దుబ్బాకలో మంత్రి పర్యటించారు. ఈ నెల 26న జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లపై స్థానిక నాయకులకు పలు సూచనలు చేశారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. దుబ్బాకపై సీఎం కేసీఆర్‌కు ఎంతో ప్రేమ ఉన్నదన్నారు. దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి కోరికమేరకు వంద పడకల దవాఖాన మంజూరు చేస్తే నేడు పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది నాయకులు కొబ్బరికాయ, కత్తెర పట్టుకొని రిబ్బన్ పెట్టుకొని తిరుగుతుండడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. దుబ్బాక బస్‌స్టాండ్ నిర్మిస్తే తామే చేశామంటూ ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే గత ఉప ఎన్నికలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. ప్రతిపక్షాలకు ఓటు వేస్తే మురికి కాలువల్లో వేసినట్టేనన్నారు. దుబ్బాకకు ఎమ్మెల్యేగా చేతల మనిషి కావాలా.. మాటల మనిషి కావాలా ప్రజలే తేల్చుకోవాలని కోరారు.

**ప్రజాఆశీర్వాదసభను విజయవంతం చేద్దాం**

దుబ్బాకలో 26న జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ దుబ్బాకకు రానుండటంతో ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు నెరవేరనున్నాయని, నియోజకవర్గ ప్రజలు కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. దుబ్బాక దుంపలపల్లి రోడ్డులో జరిగే ప్రజాఆశీర్వాద సభ, హెలీప్యాడ్ స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి మంత్రి పరిశీలించారు. దుబ్బాక చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో ఆశీర్వాద సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభలో కత్తిపోట్లకు గురైన బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొంటారన్నారు. యువకులు, విద్యార్థులు, రైతులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు మనోహర్‌రావు, రొట్టె రాజమౌళి, కౌన్సిలర్లు ఆస యాదగిరి, స్వామి, స్థానిక నాయకులు బండి రాజు, వంశి, భూంరెడ్డి, నరేశ్, రాజలింగంగౌడ్, రామస్వామిగౌడ్, సురేశ్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.


దుబ్బాకలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్న ఆర్ఎంపీలు

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

**బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి**

దుబ్బాక టౌన్, నవంబర్ 20: ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపిస్తే దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాకలో నియోజకవర్గ స్థాయి మెడికల్ ఆర్ఎంపీ, పీఎంపీ, ల్యాబ్ టెక్నీషియన్లతో ఆత్మీయ సమ్మేళనం, స్థానిక నీలకంఠేశ్వర ఫంక్షన్‌హాలులో జరుగగా ముస్లింల ఆత్మీయ సమ్మేళనం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమాలకు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలు మోసపూరిత వాగ్దానాలతో వస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో ఆర్ఎంపీలు కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు.

**మైనార్టీల ఆధ్వర్యంలో...**

మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్‌తో కలిసి మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మైనార్టీలు కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు ఆసీఫ్, నాయకులు చాంద్‌మియా ఉన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

దుబ్బాక, నవంబర్ 20: దుబ్బాకలో సోమవారం పర్యటించిన ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు పోతారంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి కలిసి ఆరోగ్య వివరాలతోపాటు సీఎం కేసీఆర్ సభ, తదితర అంశాలపై చర్చించారు. ఆనంతరం ఎంపీ ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో దుబ్బాక మండలంలోని రఘోత్తంపల్లి, గంభీర్‌పూర్, రామక్కపేట గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులున్నారు.

## నేడు దౌల్తాబాద్‌లో మంత్రి కేటీఆర్ రోడ్‌షో

దుబ్బాక టౌన్, నవంబర్ 20: దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు మంత్రి కేటీఆర్ రోడ్డు షో నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. దౌల్తాబాద్‌లో బీఆర్ఎస్ యువశక్తి బైక్‌ర్యాలీకి ముఖ్య అతిథిగా మంత్రి, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు పాల్గొంటారన్నారు. అనంతరం రోడ్డుషో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సైతం పాల్గొంటారని తెలిపారు. రోడ్‌షోకు బీఆర్ఎస్ యువ నాయకులు, బీఆర్ఎస్వీ నాయకులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వంశీకృష్ణ కోరారు.

## సభను విజయవంతం చేయాలి

రాయపోల్, నవంబర్ 20: దౌల్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం జరిగే మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియోజకవర్గ యువగ్జన సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయంతం చేయాలని జిల్లా కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ రహీమొద్దీన్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారంలో పాల్గొంటారని పేర్కొన్నారు. యువగర్జన సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. సభకు మంత్రి కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి కుడా హాజరవుతారని పేర్కొన్నారు. బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. మండల యూత్ అధ్యక్షుడు నర్ర రాజేందర్, నాయకులు కలీలొద్దీన్, స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, నాగరాజు ఉన్నారు.

## బీఆర్ఎస్‌తోనే దుబ్బాక అభివృద్ధి


దుబ్బాకలో ప్రచారం చేస్తున్న కత్తి కార్తీక, తదితరులు

దుబ్బాక టౌన్, నవంబర్ 20: దుబ్బాక నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తీక కోరారు. సోమవారం దుబ్బాకలోని 17వ వార్డులో చైర్‌పర్సన్ గన్నె వనితా భూంరెడ్డి, కౌన్సిలర్ పులిగారి కల్పన ఎల్లంతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు ఆసీఫ్, నాయకులు గోనె మధు, ఆకుల రమేశ్, తుమ్మ భాస్కర్, ఎల్లారం చందు, ఆస ప్రభాకర్, శ్యామ్, శివ, పల్నాటి రాజు, జీడి వెంకటేశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వెంటే గొల్ల కురుమలు

దుబ్బాక, నవంబర్ 20: కురుమల సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే మా సంపూర్ణ మద్దతు అని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోరె మల్లయ్య తెలిపారు. దుబ్బాకలో సోమవారం కురుమ సంఘం మండలాధ్యక్షుడు చిర్ర తిరుపతితో కలిసి విలేకరులతో మాట్లాడారు. బుధవారం భూంపల్లిలోని రామలింగేశ్వర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్న కురుమల ఆత్మీయ సమ్మేళనం, బీఆర్ఎస్ ఆశీర్వాద సభకు కురుమలు భారీ సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జిందం రాజమల్లయ్య, యువత జిల్లా అధ్యక్షుడు కోటగిరి ప్రభాకర్, నాయకులు బట్టు ఎల్లం, తిరుపతి, కొమురయ్య, మహంకాళి, రాంచంద్రం, ప్రశాంత్, పోశాద్రి, ఎల్లం పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు మళ్లీ పట్టం కట్టాలి


పెద్దగుండవెల్లిలో ప్రచారం చేస్తున్న మంజులత, జడ్పీ చైర్‌పర్సన్

దుబ్బాక, నవంబర్ 20: అంధకారంలో ఉన్న తెలంగాణలో సీఎం కేసీఆర్ వెలుగులు విరజిమ్మితే.. మరో పక్క అధికార దాహంతో కాంగ్రెస్, బీజేపీలు అంధకారంలోకి నెట్టేందుకు కుట్ర పన్నుతున్నాయని, ప్రతిపక్షాలను నమ్ముకుంటే మనకు చీకటి రోజులేనని బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ ఆరోపించారు. ఈ ఎన్నికలో ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారన్నారు. సోమవారం దుబ్బాక మండలంలో పెద్దగుండవెల్లి, తిమ్మాపూర్, పద్మనాభునిపల్లి, హబ్షీపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి మంజులతతో కలిసి పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్ముకుంటే మళ్లీ చీకటి రోజులు వస్తాయని కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత మండిపడ్డారు. ప్రజల కోసం ఆలోచించే మంచి మనసున్న నాయకుడు ప్రభాకర్‌రెడ్డిని ఆశీర్వాదించాలని కోరారు.

**మహిళలకు సమూచిత న్యాయం**

సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అందుకు మరోసారి కేసీఆర్ సర్కారును ఆశీర్వదించాలని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజా శర్మ కోరారు. కేసీఆర్ సర్కారులోనే మహిళలకు సమూచిత న్యాయం దక్కిందన్నారు. దుబ్బాక అభివృద్ధి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. ఉప ఎన్నికలో మాయమాటలతో మోసిగించిన బీజేపీ రఘునందన్‌కు ఈసారి డిపాజిట్ కూడా దక్కకుండా చేయలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సోలిపేట సతీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పరిశీలకుడు ఎల్లు రవీందర్‌రెడ్డి, దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలతాకిషన్‌రెడ్డి, జడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అస్క రవి, సర్పంచ్‌లు సద్ది రాజిరెడ్డి, మంజుల, పరశురాములు, శ్రీనివాస్, ఎంపీటీసీ మాధవి నాయకులు సంజీవ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభాకర్‌రెడ్డి గెలుపును ఆపలేరు

మిరుదొడ్డి, నవంబర్ 20: సీఎం కేసీఆర్ అమలు సంక్షేమ పథకాలు ప్రజల గుండెలను అద్దుకోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపునకు దుబ్బాకలో ఎవ్వరూ ఆపలేరని ఆత్మకమిటీ చైర్మన్ నమిలె భాస్కరా చారి అన్నారు. సోమవారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మండల కేంద్రమైన మిరుదొడ్డి టౌన్‌లో పార్టీ సీనియర్ నాయకుడు బూత్ అధ్యక్షుడు గొల్ల రాములు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ న్ సభ్యుడు ఎండీ.అహ్మద్, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్మల స్వామి, బీఆర్ఎస్ నాయకులు సిరినేని వెంకటయ్య, ఎల్మల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరా చారి